# 04-07-2011 ఉదయం 11.00గం॥లకు నగర పాలక సంస్థ, కౌన్సిల్ హాలు నందు నిర్వహించిన సమావేశపు మినిట్స్

నగర కమీషనర్ శ్రీ కె. సుధాకర్‌గారు నేడు నగరపాలకసంస్థ కౌన్సిల్ సమావేశ మందిరము నందు రిటైల్ మరియు హోల్‌సేల్ వ్యాపార అసోసియేషన్ల ప్రతినిధులు, హోటల్, అన్ని కిరాణా షాపులు, షాపింగ్ మాల్స్ యజమానులకు, కార్పొరేట్ కళాశాలల ప్రతినిధులు, వైద్యశాలలు, ఫంక్షన్ హాల్స్ యజమానులకు, కళ్యాణమండపాల యజమానులకు, పారిశ్రామికవేత్తలకు, నగరంలోని ఎన్.జి.ఓ.లకు నగరంలో ప్లాస్టిక్ కవర్ల వినియోగంపై నిషేధానికి తీసుకోవలసిన చర్యలు మరియు వారి సహకారం కొరకు ప్రత్యేక సమావేశమును నిర్వహించారు.

సదరు సమావేశము నందు గౌ॥ కమీషనర్‌గారు మాట్లాడుతూ సమావేశమునకు విచ్చేసిన వివిధ సంస్థల ప్రతినిధులను, ఎన్.జి.జి.ఓ. ప్రతినిధులనుద్దేశించి ప్లాస్టిక్ వినియోగంపై నిషేధానికి వారి సహకారాన్ని కోరారు పట్టణంలోని కాలనీలను దత్తత తీసుకోవలసినదిగా కోరినారు.

సదరు విషయంపై లోక్‌సత్తా అధ్యక్షులు శ్రీ నారాయణరెడ్డిగారు మాట్లాడుతూ! నగరపాలకసంస్థ నందు ప్లాస్టిక్ నిషిద్ధానికి చర్యలు తీసుకోవడానికి నియమించబడిన అధికారులు వారికి కేటాయించిన విధులపై మాత్రమే దృష్టినిసారించి, బాధ్యతతో పనిచేయుటయేగాక ప్లాస్టిక్‌ను విచ్చలవిడిగా వినియోగించేవారిపై చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమము ముందస్తు ప్రణాళికతో కొనసాగాలని కోరారు.

అలాగే ఆసర సభ్యులు శ్రీ మల్లిఖార్జునరావుగారు మాట్లాడుతూ! కోల్డ్‌స్టోరేజ్ అసోసియేషన్ వారితో మాట్లాడగా వారి తరపున వెయ్యి క్లాత్ బ్యాగ్‌లను అందిస్తామని, సదరు క్లాత్‌బ్యాగ్‌లను ప్రజలకు పూర్తి అవగాహన కలిగే విధంగా వినియోగించాలని తెలియజేశారు.

మున్సిపల్ రేట్‌పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ పరంధామయ్యగారు మాట్లాడుతూ! తొలుత ప్లాస్టిక్ బ్యాగ్‌ల నిషేధంపై కోర్టు విధించిన ఆంక్షల యొక్క పూర్తి వివరములను కమీషనర్‌గారి ద్వారా తెలుసుకుని, ప్లాస్టిక్ బ్యాగ్‌ల నిషేధంపై తమ వంతు బాధ్యతగా అందరం సహకరిస్తామని, అంతేకాక కోర్టు విధించిన ఆంక్షలను విధిగా పాటించునట్లుగా నగరపాలకసంస్థ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.

హోల్‌సేల్ మ్యానుఫ్యాక్చరర్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ! మేము కూడా మా అసోసియేషన్ తరపున 40 మైక్రాన్ల కన్నా తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌లను వినియోగించకుండా నిషేధం పాటిస్తామని తెలిపారు. అలాగే 40 మైక్రాన్ల కన్నా తక్కువ మందం ఉన్న క్యారీబ్యాగ్‌లు మేము అమ్మకపోయినా ఇతర ప్రాంతాల

నుండి వ్యాపారులు దిగుమతి చేసుకుంటున్నారని, వారిపై తగు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.

హిందూ కాలేజి హెడ్ ఆఫ్ ది బోటనీ డిపార్ట్‌మెంట్ శ్రీమతి జయగారు మాట్లాడుతూ! కళాశాల విద్యార్థులకు కూడా తమ వంతుగా ప్లాస్టిక్ నిషేధంపై వారికి అవగాహన కల్పిస్తున్నామని, విద్యార్థులు ప్రజలకు అవగాహనకు సులభ మాధ్యామాలుగా ఉపయోగపడతారని, పై కార్యక్రమములో అందరూ సమన్వయంతో కృషి చేసినయెడల క్లీన్ అండ్ గ్రీన్ గుంటూరుతోపాటు, గ్రేటర్ గుంటూరు కూడా సాధించవచ్చునని ఈ

సందర్భంగా తెలియజేశారు. హిందూ కాలేజి నుండి పాత బస్టాండు వరకు గల తోపుడ బండ్ల వ్యాపారులపై దృష్టి పెట్టవలసినదిగా కోరినారు.

ప్రయోజన ఆర్గనైజేషన్ సభ్యులు వెంకట్రావు గారు మాట్లాడుతూ! నగరలో ప్రతి రోజు ఉత్పత్తి అవుతున్న చెత్తలో కనీసం 80 శాతం ప్లాస్టిక్ వ్యర్థాలు ఉన్నట్లు తెలుస్తుందని, హైదరాబాద్ నగరపాలకసంస్థ మాదిరిగా ప్లాస్టిక్ నిషేధాన్ని ఇక్కడ కూడా అమలు చేయాలని కోరారు. అదేవిధంగా కళ్యాణమండపాలు, ఫంక్షన్ హాల్స్ నందు కూడా ఫంక్షన్ల సమయాలలో ప్లాస్టిక్ ప్లేట్లు మరియు గ్లాసుల వినియోగాన్ని నిలిపివేయాలని తెలిపారు. అలాగే డ్వాక్వా గ్రూపుల ద్వారా నగరంలో ప్రజలకు అవగాహన కలిగించేందుకు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు, ఇంటి వద్దనే ప్లాస్టిక్ వేరు చేసిన మున్సిపల్ వేస్ట్ నందు ప్లాస్టిక్ లోడు తగ్గగలదని సూచించినారు. 40 మైక్రాన్ల కంటే ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌లపై ప్లాస్టిక్ వాడటం ఆరోగ్యానికి హానికరం అనే వార్నింగ్‌ను ముద్రించుట వలన, ప్రజల కొనుగోలు చేయునపుడు కొంతైనా ప్లాస్టిక్ వాడకం మంచిది కాదు అనే ఆలోచన కల్గించవచ్చు అని సూచించినారు.

అవగాహన ప్రతినిధులైన శ్రీ పి.ఎస్. మూర్తిగారు మాట్లాడుతూ! నగరంలో వ్యాపారస్తుల సహకారం కూడా పూర్తిగా ఉన్నదని, అధికారులు మరియు వ్యాపారస్తులు నిర్దేశిత గడువును ఎంచుకుని పాంప్లెట్స్, పోస్టర్ల ద్వారా ప్రజలకు అవగాహన కలిగించి, ప్లాస్టిక్ నిషేధాన్ని అమలు చేయాలని, గడువు దాటిన అనంతరం ప్లాస్టిక్ వినియోగంపై విరుద్ధంగా ప్రవర్తించేవారిపై తగు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.

వినియోగదారుల సంఘం ప్రతినిధి **శ్రీ జోగారావుగారు** మాట్లాడుతూ! ఆరోగ్యానికి హాని కలిగించే ప్లాస్టిక్ క్యారీబ్యాగ్‌ల వినియోగాన్ని నిషేధించి, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని గుంటూరు ప్రజలకు అందించాలని తెలియజేశారు. అదేవిధంగా నగరంలోన డంపర్ బిన్‌లు తరలించిన అనంతరం ఆ ప్రదేశంలో బ్లీచింగ్ చల్లాలని ఈ సమావేశంలో కమీషనర్‌గారిని కోరారు. ఇంటి వద్దనే సెగ్రిగేషన్ జరిగినట్లయితే ప్లాస్టిక్‌ను కొంతవరకు తడిచెత్తనుండి వేరు చేసి రిసైకిలింగ్ పంపుట గురించి పరిశీలించవలసినదిగా కోరినారు.

శ్రీ వి.వి. కృష్ణయ్య, ఫ్లాట్స్ ఓనర్స్ అసోసియేషన్ ప్రసిడెంట్ గారు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వలన కలిగే నష్టాల నుండి ప్రజలలో అవహాగన కల్పించుటకు చర్యలు తీసుకొవలెనని సూచించినారు.

శ్రీ ప్రసాదు గారు మాట్లాడుతూ ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వలన డ్రైన్‌లో ఏర్పాడుచున్న అటంకములు పారిశుధ్యకార్యక్రమ నిర్వహాణలో ప్లాస్టిక్ వల్ల వస్తున్న ఇబ్బందులను వివరిస్తూ సి.డి. తయారు చేయించి నిషేధం యొక్క అవసరము పై స్కూల్స్‌లో, కాలేజిలలో విద్యార్థులకు అవగాహన కల్గించవలసినదిగా కోరినారు.

చివరిగా ఆయా సంస్థల ప్రతినిధులు, సభ్యుల సూచనలు సలహాల అనంతరం నగర కమీషనర్ శ్రీ కె. సుధాకర్‌గారు మాట్లాడుతూ! నగరపాలకసంస్థలో 40 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ క్యారీబ్యాగ్‌ల వినియోగ నిషేధాన్ని అమలుకు నియమించబడిన అధికారులు మరియు సిబ్బంది పూర్తి ఏకాగ్రతతో, ఇదే అంశంపై వారు

పని చేయుచున్నారని తెలియజేశారు. అదేవిధంగా నగరంలోని తోపుడు బండ్లు, షాపింగ్‌మాల్స్, వ్యాపార సముదాయాలపై అనేక పర్యాయాలు దాడులు నిర్వహించి ప్లాస్టిక్ క్యారీబ్యాగ్‌లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. సదరు విషయంపై గతంలో అనేక సార్లు సమావేశాలు నిర్వహించామని, అలాగే ఇకపై కూడా ప్లాస్టిక్ వినియోగ నిషేధం పూర్తిగా అమలయ్యేవరకు సమావేశాలు, అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉంటామని తెలియజేశారు. గతంలో ప్లాస్టిక్ నిషేధంపై ఒక నెల గడువు నిర్దేశించామని,

నగరంలో జీరో శాతం 40 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న క్యారీ బ్యాగ్‌ల వినియోగం నిషేధించుటకు చివరి సారిగా మరొక నెల అనగా **ది.01-07-2011 నుండి 31-07-2011** వరకు ఆఖరి గడువుగా నిర్దేశిస్తున్నామని తెలియజేస్తూ, ఆ తరువాత కోర్టు ఉత్తర్వుల ప్రకారము ఆంక్షలు విధిగా అమలు చేస్తామని తెలియజేశారు. ప్రజల ఆరోగ్యం కాపాడుకొనుటకు మరియు పశువులు ప్లాస్టిక్ బారీన పడకుండా క్యారీ బ్యాగుల నిషేధం పటిష్ఠంగా జరుపుటకు ఆదేశాలు జారీచేసినారు.

సదరు సమావేశము నందు ఎం.హెచ్.ఓ. శ్రీ శోభారాణి, బయాలిజిష్టు శ్రీ.పి.వి.నరశింహారావుగారు ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శ్రీ రవీంద్రనాయక్, శానిటరీ సూపర్వైజర్ శ్రీ ఎం.సి.హెచ్. కోటయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, మరియు పై తెలిపిన వివిధ సంస్థల, వ్యాపార, వాణిజ్య సంస్థల, ఎన్.జి.ఓ.ల ప్రతినిధులు ఇతరులు పాల్గొన్నారు.